# తిరుప్పావై - 2

## తిరుప్పావై 2వ -పాశురము

వైయత్తు వాழ்వీర్కాళ్! నాముం నమ్ పావైక్కు,

శెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో, పాఱ్కడలుళ్

పైయ త్తుయిన్ద పరమ నడిపాడి,

నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి,

మైయిట్టెழுతోమ్ మలరిట్టు నామ్ ముడియోమ్

శెయ్యాదన శెయ్యోమ్ తీక్కురళై చ్చెన్ఱోదోమ్,

ఐయముమ్ పిచ్చైయు మాన్దనైయుమ్ కైకాట్టి,

ఉయ్యుమాఱెణ్ణి ఉగన్దేలో రెమ్బావాయ్

## 2వ పాశురము -పద విభాగము

వైయత్తు - వాழ்వీర్గాళ్ - నాముం - నంపావైక్కు

శెయ్యుం - కిరిశైగల్ - కేళీరో - పార్కడలుళ్

పైయ్యతుయిన్దపరమన్ - అడిపాడి

నెయ్యుణ్ణోం - పాలుణ్ణోం - నాట్కాలే - నీరాడి

మైయిట్టు - ఎழுదోం - మలరిట్టు - నాం - ముడియోం

శెయ్యాదన - శెయ్యోం - తీక్కురళై - శెన్ఱు - ఓదోం

ఐయ్యముం - పిచ్చైయుం - ఆన్దనైయుం - కైకాట్టి
ఉయ్యుమారెణ్ణి - ఉగన్దు - ఏల్+ఓర్+ఎం+పావాయ్

## 2వ పాశురము -ప్రతిపదార్ధము

| | | |
|---|---|---|
| వైయత్తు | = | భూమియందు ఉండి |
| వాళ్ళ్వీర్గాళ్ | = | సుఖించగోరు వారలారా! |
| నామం | = | మనమున్నూ |
| నం | = | మనయొక్క |
| పావైక్కు | = | వ్రతానికి |
| శెయ్యుం | = | చేయునట్టి |
| కిరిశైగల్ | = | క్రియలు |
| కేళీరో | = | వినండి |
| పార్గడలుళ్ | = | పాలకడలిలో |
| పైయ్య | = | పడగల నీడలో ఒరగా |
| తుయిన్ర | = | పవ్వళించిన |
| పరమన్ | = | పరమాత్మునియొక్క |
| అడి | = | శ్రీపాదములను |
| పాడి | = | కీర్తించి(గానం చేసి) |
| నెయ్ | = | నేతిని |
| ఉణ్ణోం | = | తినము |

| | | |
|---|---|---|
| పాల్ | = | పాలను |
| ఉణ్ణోం | = | తినము |
| నాళ్+కాలే | = | తెల్లవారు ఝాముననే |
| నీరాడి | = | స్నానం చేసి |
| మై ఇట్టు | = | కాటుకను మా అంతట మేముగా |
| ఎழுదోం | = | పూసుకొనము |
| మలరిట్టు | = | పూవులను |
| నాం | = | మనము |
| ముడియోం | = | ముడుచుకొనము |
| శెయ్యాదన | = | కూడని పనులను |
| శెయ్యోం | = | చేయము |
| తీ | = | కాల్చునట్టి |
| కురళై | = | చాడీ మాటలను |
| శెన్టు | = | పనికట్టుకు వెళ్ళి |
| ఓదోం | = | చెప్పము |
| అయముం | = | దానమును |
| పిచ్చైయుం | = | ధర్మమును |
| ఆన్దనైయుం | = | చేతనైనంతవరకు |
| కైకాట్టి | = | సమర్పించి |
| ఉయ్యుం | = | ఉజ్జీవించు |
| ఆఱు | = | విధానమును |

ఎణ్ణి =తలంచి

ఉగన్దు =సంతోషముగా పై నియమాలని పాటిద్దాం

ఏల్+ఓర్+ఎం+పావాయ్ = ఇదియే మా గొప్ప వ్రతము సుమా

## 2వ పాశురము -తాత్పర్యము

దోషములు లేని శుద్ధమాణిక్యములు పొదగబడి నిర్మించిన మేడ, దానిచుట్టూ ప్రకాశించునట్లు దీపములు వెలుగుచుండగ, విలాసమును సూచించు అగరుధూపములు ఘుమఘుమలాడుచుండగ, ఆ శ్రీకృష్ణుడు కావాలంటే రాక ఏమి చేస్తాడనే ఉపేక్షచే సర్వ లక్షణోపేతమైన హంసతూలికా తల్పము పై నిదురించు ఓ మామగారి కూతురా! కాంతి వల్ల గుర్తు తెలియకయున్న నీ మాణిక్యఖచితమైన తలుపు యొక్క గడియను తెరువుమా! ఓ మేనత్తగారు! పోనీ మీరైనా ఆమెను లేపి పంపండి! ఏమమ్మా! మీ అమ్మాయి మూగదా? లేక చెవిటిదా? లేక అలసి బద్ధకించుచున్నాదా? అదీకానిచో లేవకుండా ఆమె నెవరయినా మంత్రించినారా? లేక అడ్డుచున్నారా? ఆశ్చర్యచేష్టలు కల శ్రియఃపతి, పరమపదనివాసియే యైననూ మనకొఱకై శ్రీకృష్ణుడై వచ్చినాడని ఇంకా ఇంకా ఆయన తిరునామాలు పాడుచుండ వెంటనే లేపి పంపుడు.